జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
సోమవారం 30, డిసెంబర్ 2024 పేజీలు 8

## వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



2లో..

## నిర్దిష్ట గడువులోగా ఇందిరమ్మ

# ఇళ్ళ సర్వే పూర్తి చేయాలి

## రాష్ట్ర హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ చాణక్య

3లో..

వరంగల్ సిటీ, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి):
ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజినీర్ చాణక్య అన్నారు.



## కవి రచయిత సుధాకర్

# అరుదైన గుర్తింపు



8లో..

**జాబిలమ్మ కవిత సంపుటికి అభినందనల వెల్లువ**

డోర్నకల్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)... ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభకు సి.బి.ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.తెలుగు రచయితలు హాజరై తెలుగు బాష మనుగడకు,పరిరక్షణలో రచయితల పాత్ర అనే అంశంపై ప్రధానంగా చర్చించారు. భాషా ప్రాముఖ్యతను సామాన్య ప్రజలకు తెలియజేసే విధంగా రచనలు చేస్తూ చైతన్యం తీసుకురావాలని అభిలాషించారు.

# నిర్దిష్ట గడువులోగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి

లఆదివారం జిడబ్ల్యూఎంసీ పరిధిలోని కాశిబుగ్గ, తదితర ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఆన్లైన్ లో నమోదు తీరును ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన సర్వే నమోదులో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. తప్పులు లేకుండా ఆప్ లో సర్వే వివరాలు నమోదు చేయాలని, సర్వే యాప్లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ఉన్నతాధికారులకు దృష్టి కి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు.హౌసర్వే పారదర్శకంగా కొనసాగాలని, ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి వారికి లబ్ది చేకూర్చాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిడబ్ల్యూఎంసీ అదనపు కమిషనర్ జోనా, ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, రెవిన్యూ అధికారులు శ్రీనివాస్, శహజాది బేగం, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి ఎంపీడీవో ఎల్ భాస్కర్

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగవంతంగా చేయాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. మండలంలోని బుద్ధారం గ్రామాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... సర్వేను తప్పులు లేకుండా జాగ్రత్తగా చేయాలని సర్వే చేస్తున్న సిబ్బందికి సూచించారు. ప్రజలందరూ అధికారులకు పూర్తిగా సహకరించి అడిగిన పత్రాలను ఇవ్వాలన్నారు. దూర ప్రాంతంలో ఉన్న ప్రజలు సర్వేలో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హేమంత్, సీసీ బాబా, ఫీల్డ్ అసిస్టెంట్ సారంగం కారోబార్ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



# చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షునిగా కూరపాటి సుదర్శన్

**పాలకుర్తి డిసెంబర్ 29( ప్రజా జ్యోతి )**

హైదరాబాదులోని ధనుంజయ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సమావేశంలో మండల కేంద్రానికి చెందిన కూరపాటి సుదర్శన్ ను జిల్లా అధ్యక్షుడిగా, ఉపాధ్యక్షులు పాము బిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా బీరు నరసింహులు, కార్యదర్శిగా శ్రీరామ సుధాకర్, కోశాధికారిగా చెన్న ఉపేందర్, ప్రచార కార్యదర్శిగా దేవ సాని నరేష్ ను ఎన్నుకోవడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం,చేనేత కార్మికులు సమావేశంలో అధ్యక్షునిగా నాకు అవకాశం ఇచ్చిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు వారందరికీ రుణపడి ఉంటానని అన్నారు. పద్మశాలి సంఘం, చేనేత కార్మికులకు ఎలాంటి ఆపదలు వచ్చినా అధికారులతో చర్చించి న్యాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పోగు చిరంజీవి రాపోలు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




# అడవి పందులు అడవి కోడిని వేటాడిన వ్యక్తులు అరెస్ట్





**– వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు**
**– ములుగు ఫారెస్ట్ రేంజ్ అధికారి డోలి శంకర్**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లాలో అడవి పందులు,అడవి కోడిని వేటాడిన వ్యక్తులను ములుగు అటవీ శాఖ అధికారులు ఆదివారం అరెస్ట్ చేసినట్లు ములుగు ఫారెస్ట్ రేంజ్ అధికారి డోలి శంకర్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ డోలి శంకర్ మాట్లాడుతూ..ములుగు మండలం పతిపల్లి ఎదల్ల చెరువు నుండి మాన్ సింగ్ తండాకు అటవీ మార్గం గుండా పులి పాదముద్రల కోసం ఫారెస్ట్ సిబ్బంది వెతుక్కుంటూ వెళ్తున్నారు. పతిపల్లి ఎదల్ల చెరువు పరిసరాల్లో అడవి పందులను ఉచ్చులతో వేటాడిన వేటగాళ్ళను ఫారెస్ట్ అధికారులు గుర్తించి పట్టుకున్నారు.వారి వద్ద నుండి అడవి పందితో పాటు అడవి కోడిని స్వాధీనం చేసుకుని వైల్డ్ లైఫ్ యాక్ట్ ప్రకారం నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి డోలి శంకర్ తెలిపారు.అడవిలో చెట్లని నరికిన,అడవిజంతువులను వేటాడిన శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ శంకర్ హెచ్చరించారు.



# రౌడీ షీటర్లు గతాన్ని మరచిపోయి కొత్త జీవితానికి ముందడుగు వేయాలి

**బచ్చన్నపేట ఎస్సై ఎస్కే హమీద్**

**బచ్చన్నపేట డిసెంబర్ 29(ప్రజాజ్యోతి):**

రౌడీషీటర్స్ ఈ కొత్త సంవత్సరం సందర్భంగా తమలో మార్పు తెచ్చుకొని నేర ప్రవృత్తిని మార్చుకుని సమాజంలో కలవాలని, సాధారణ పౌరుల్లాగా నూతన జీవితం ప్రారంభించాలని బచ్చన్నపేట ఎస్సై ఎస్.కె హమీద్ సూచించారు.ఆదివారం బచ్చన్నపేట పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. పిల్లలు తమ తల్లిదండ్రులను చూసి ఎదుగుతారని, అందుకని రౌడీషీటర్లు నేర ప్రవృత్తిని వదిలి తమ పిల్లల భవిష్యత్తును ఉన్నత శిఖరాల వైపు నడిపించేలా బాధ్యత వహించాలని ఆయన సూచించారు. నేరస్థులు తొందరపాటులో నేరాలు చేసినా సరే తప్పు చేయని వారి కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పోలీసు ఆఫీసర్స్ పిల్లలు పోలీసులు అవుతున్నారని, డాక్టర్స్ పిల్లలు డాక్టర్స్ అవుతున్నారని రౌడీ షీటర్స్ పిల్లలు తమ తల్లిదండ్రులను అనుసరిస్తే నేరస్థులుగా తయారవుతారని ఎస్సై హమీద్ పేర్కొన్నారు. నేర ప్రవృత్తిని మార్చుకోవడానికి అవకాశం ఇస్తున్నామని, మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. రౌడీషీటర్గా ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక బృందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.భూకబ్జాలు, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. మార్పు కోసం ప్రయత్నించే వారికి సమాజ సేవ చేసే అవకాశం కూడా కల్పిస్తామని, పోలీసులు రౌడీషీటర్ల నుంచి కోరుకునేది మార్పు మాత్రమేనన్నారు. తమ చుట్టు జరిగే నేరాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించే వారికి, మార్పు వచ్చిన వారికి పాజిటివ్ షీట్ ఓపెన్ చేస్తామని హామీ ఇచ్చారు.రౌడీషీట్ రికార్డులో వారు చేసే మంచి పని కూడా ఎంటర్ చేస్తామని, మార్పు పూర్తిగా వస్తే రౌడీషీట్ తొలగించేందుకు అవకాశం కూడా ఉందని ఎస్సై హమీద్ తెలిపారు. గతాన్ని మరచిపోయి మంచి మనసుతో ముందడుగు వేయాలని అందులో వారి కుటుంబ పాత్ర చాలా ముఖ్యమని పేర్కొన్నారు. జైలులో గడిపే వారికంటే నేరాలకు పాల్పడకుండా సమాజంలో మంచి పౌరులుగా ఉండే వారికి కుటుంబంతో సంతోషంగా గడిపే అవకాశం ఉంటుందని పేర్కొన్నానరు.

## రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థి అభిరామ్

**గణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 సైక్లింగ్ పోటీల్లో భాగంగా రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల విద్యార్థి పసునూటి అభిరామ్ ఆదివారం పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. తుక్కుగూడలో ని మహేశ్వరంలో అండర్ 16 విభాగంలో 10 కిలోమీటర్ల సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్నాడు. ఈనెల సీఎం కప్ లో భాగంగా నిర్వహించిన జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీల్లో పాల్గొన్నాడు.



# కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం యువత పని చేయాలి..!





– పరకాల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్

సంగెం,(ప్రజాజ్యోతి): పరకాల నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన యువత నూతన ఉత్సవముతో పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు.ఆదివారం రోజున సంగెం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్ అధ్యక్షతన జరిగిన నూతనంగా పరిచయ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ హాజరై మాట్లాడారు.ముందుగా ఎన్నికైన పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ యువత,అన్ని గ్రామాల యూత్ నాయకులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిని మండల అధ్యక్షుడిని కమిటీ సభ్యులను యువజన కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ...పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలనుసారం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.పరకాల నియోజకవర్గంలో అన్ని పాత కమిటీలను రద్దు చేసి నూతన కమిటీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నిక చేసిందన్నారు.గత పది సంవత్సరాలు టీఆర్ఎస్ ప్రభుత్వంలో పందికొక్కుల్లా రాష్ట్రాన్ని దోచుకున్న దొంగలు కాంగ్రెస్ ని విమర్శిస్తే గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలను,ప్రజల పై జరిగిన దౌర్జన్యాలను యువత ప్రజలకు తెలియజేయాలని సూచించారు.పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దృఢ సంకల్పంతో ఉన్నారు.పది సంవత్సరాలు భూ కబ్జాలను,వనరులను దోచుకున్న దొంగల గుట్టు రట్టు చేసి అవినీతి బిఆర్ఎస్ అడ్రస్ లేకుండా చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు,చేస్తున్న అభివృద్ధిని గడపగడపకు తీసుకుపోయే బాధ్యత యువతపై ఉందన్నారు.అనంతరం మండల అధ్యక్షుడు రమేష్ నాయక్ మాట్లాడుతూ..ఇక నుండి గ్రామాల్లో యువతను బలపేతం చేస్తానని అన్నారు.యువత ప్రతి కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ అచ్చ వర్ష,మండల ఉపాధ్యక్షులు మందాటి అనిల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి భరత్,కార్యదర్శి సన్నీ శ్రీకరుడు,సీనియర్ నాయకులు శ్రీకర్,ఆగపాటి రామకృష్ణ,దామరుప్పుల వీరేష్,జిల్లా నాయకులు మర్రి క్రాంతి,గీసుకొండ వైస్ ప్రెసిడెంట్ మండల నరేష్,రాజు,రఘు,కార్తీక్,కత్తి నరేష్,వివిధ గ్రామాల యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ రాజ్యంతో–ఇంటింటా సౌభాగ్యం

– కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము

నాలుగో వార్డులో ఇందిరమ్మ ఇండ్ల సర్వే

మొగుళ్లపల్లి డిసెంబర్ 29 ప్రజాజ్యోతి: ఇందిరమ్మ రాజ్యంలో..ఇంటింటా సౌభాగ్యాలు కలుగుతాయని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని నాలుగో వార్డులో కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే చేస్తున్న మొగుళ్లపల్లి పంచాయతీ కార్యదర్శి దాస్యం నరేష్ తో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇల్లు లేని నిరుపేదలు ప్రజాపాలనలో సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా గ్రామపంచాయతీ సెక్రెటరీ దాస్యం నరేష్ ఇందిరమ్మ యాప్ ద్వారా సర్వే చేపట్టడం జరుగుతుందని, ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. గ్రామంలోని ప్రజలు ఇంటి పన్ను, నల్ల పన్ను, కరెంట్ బిల్లు, ఇంటి స్థలం పేపర్లు తగిన వివరాలు పంచాయతీ కార్యదర్శి కి అందజేయాలని నడిగోటి రాము కోరారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు


–యాదవ వాడలో ఇందిరమ్మ సర్వే నిర్వహించిన పంచాయితీ కార్యదర్శి వాజీద్

సంగెం,(ప్రజాజ్యోతి): మండలంలోని కుంటపల్లి గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభయహస్తం,ప్రజాపాలన ఆరుగ్యారంటీలో భాగంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లే లక్ష్యంగా,పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలతో గ్రామంలో గత 13 రోజులుగా ఇందిరమ్మ సర్వే ఆరు ఏడో వార్డులు యాదవ వాడ లక్క మారి వాడలో పంచాయితీ కార్యదర్శి వాజీద్ ఇందిరమ్మ సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు పెంతల ప్రతాప్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు జున్న రాజమల్లు,రౌతు వరదరాజులు,గ్రామ నాయకులు జున్న రమేష్,జున్న రాజ్ కుమార్,కావటి రాజు,పులిపాటి మధు,కత్తుల సురేష్,తదితరులు పాల్గొన్నారు



# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా యార కార్తీక్

మొగుళ్లపల్లి డిసెంబర్ 29 ప్రజాజ్యోతి: సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్సిపేట గ్రామానికి చెందిన యార కార్తీక్ నియమితులయ్యారు. ఈ మేరకు సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన యార కార్తీక్ పాత్రికేయులతో మాట్లాడారు. ప్రభుత్వం సమాచార హక్కు చట్టం కమిషనర్లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. ఆర్టిఐ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్లు లేక వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టిఐ కమిషనర్లను నియమించాలన్నారు. తెలంగాణలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్నో రకాల ఆర్టిఐ దరఖాస్తులకు సమాధానం లేక పోతుందన్నారు. వేలల్లో ఆర్టిఐ దరఖాస్తులు ఉన్నాయని, ఇప్పటికైనా ఆర్టిఐ దరఖాస్తులకు స్పందించి..తక్షణమే పరిష్కారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్, తెలంగాణ మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి ప్రియా రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## యూనిసెం ఆధ్వర్యంలో


# పత్తి పంట క్షేత్ర ప్రదర్శన

వరంగల్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 29( ప్రజా జ్యోతి): వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కొండాపూర్ గ్రామంలో యూనిసెన్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆదివారం పత్తి పంట క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.భూక్య సారయ్య పొలంలో వేసిన యూనిసెన్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన శ్రీవల్లి మిరపరకం అద్భుతంగా దిగుబడి వస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి అనిల్ తెలిపారు.ఈ నూతన అద్భుత మిర్చి వంగడాన్ని రైతులందరికీ క్షేత్ర ప్రదర్శన ద్వారా వివరించడం జరిగింది. క్షేత్ర ప్రదర్శనకు మండలంలోని 25 గ్రామాల నుంచి 400 మంది రైతులు హాజరయ్యారు.ఇలాంటి మిరప వంగడాన్ని అందించిన యూనిసెం అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మిర్చి పంట పండించిన రైతు భూక్య సారయ్య ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం వరంగల్ జిల్లా డిస్ట్రిబ్యూటర్ కార్తికేయ సీడ్స్ యజమాని కొట్టం కుమార్ రెడ్డి, నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన సబ్ డీలర్ బిక్షపతి, అనుముల హరికృష్ణ రెడ్డి, ఆధ్వర్యంలో మిరప తోట క్షేత్ర ప్రదర్శన నిర్వహించగా కంపెనీ ప్రతినిధులు అనిల్, రవి, వివేక్, కమలాకర్ ,తదితరులు పాల్గొన్నారు,



# పడిపూజలో భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్





పరకాల, డిసెంబర్ 29, ప్రజా జ్యోతి.

పరకాల పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి వారి దేవాలయంలో ఆదివారం రోజున పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములతో నిర్వహించిన అయ్యప్పస్వామి వారి మహా పడిపూజ మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈరోజు ఇక్కడ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలందరిపై అయ్యప్ప స్వామివారి కృప, చల్లని చూపు తప్పక ఉండాలని వేడుకున్నారు. అనంతరం అయ్యప్ప స్వాములు, కాంగ్రెస్ నేతలతో కలిసి అక్కడే స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## సిపిఎం బహిరంగ సభను జయప్రదం చేసిన ప్రజలకు ధన్యవాదములు

**సిపిఎం మండల కార్యదర్శి మునిగేలా రమేష్**

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, డిసెంబర్ 29 ( ప్రజాజ్యోతి ) :**

స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్ మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీలలో స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో జరిగిన సిపిఎం జనగామ జిల్లా 3వ మహాసభలు మరియు బహిరంగ సభను జయ ప్రదానికి కృషి చేసిన పార్టీ శ్రేణులు అందరికీ , సహకారాలు అందించిన నాయకులకు అన్ని తరగతుల ప్రజలకు అధికారులకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు సిపిఎం మండల కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. సిపిఎం ఉద్యమ చరిత్రలో జిల్లా 3వ మహాసభల స్ఫూర్తితో పార్టీ విస్తరణకు ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తామని తెలిపారు. అనునిత్యం పేద ప్రజల పక్షాన సిపిఎం పోరాటం చేస్తుందని కార్మిక కర్షక మహిళల యువత విద్యార్థి హక్కుల కోసం నిలబడుతుందని




అన్నారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ఘన్పూర్ మండల ప్రజల సమస్యల పరిష్కారానికై పోరాటాలు ఉద్యమాలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కుర్ర ఉప్పలయ్య, చిలుముల్ల భాస్కర్ తొడెంగల ఐలయ్య, శివునిపల్లి శాఖ కార్యదర్శి భూశెట్టి రాంబాబు పాల్గొన్నారు.

## ఆరే కటికల అభివృద్ధికి ప్రభుత్వాలు సహకరించాలి

**– ఘనంగా ఆరె కటిక సంఘం వార్షికోత్సవం**

**వరంగల్ సిటీ, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి):**

ఆరే కటికల అభివృద్ధికి ప్రభుత్వాలు సహకారం అందించాలని రంగశాయిపేట ఆరే కటిక సంఘం అధ్యక్షులు, ఆరే కటిక సమాజ్ జాతీయ నాయకులు రావుల బాలరాజు అన్నారు. ఆదివారం నగరంలోని రంగశాయిపేట ఆరే కటిక సంఘం 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు రావుల బాలరాజు, నవీన్ లతో పాటు కార్యవర్గం జ్యోతి ప్రజ్వలన చేసి ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా రావుల బాలరాజు, నవీన్ లు మాట్లాడుతూ సభ్యులు సామాజికంగా, ఆర్థికంగా ఎదగటానికి పరపతి సంఘాలు ఉపయోగపడతాయని అన్నారు. సభ్యులంతా ఐకమత్యంతో ఇలాగే ముందుకు పోవాలని అన్నారు. క్రమశిక్షణతో ఐక్యమత్యంగా నిర్వహిస్తున్న రంగశాయిపేట ఆరే కటిక సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు సంఘాలకు ఆదర్శనంగా నిలిచిందని అందుకు సహకరిస్తున్న సభ్యులకు, సేవలు అందిస్తున్న కార్యవర్గాన్ని అభినందించారు. ఆరె కటిక కులస్థులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించి అండగా ఉండాలన్నారు. 60 ఏళ్ళు పై పడిన సభ్యులతో పాటు ప్రతిభ కనబరిచిన వారిని సత్కరించారు. సభ్యులతో పాటు అంతకు ముందు ప్రధాన కార్యదర్శి రావుల నవీన్ వార్షిక నివేదికను వివరించారు. సంఘాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న కమిటీనే తిరిగి ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని ఎన్నిక అయిన కమిటీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రావుల ప్రవీణ్ , డాక్టర్ మధు, కోశాధికారి రావుల రాజుకుమార్, సహాయ కోశాధికారులు రావుల మహేష్, రాజు, సహాయ కార్యదర్శి గోగికార్ నాగరాజు, విజయ్, ఆర్గనైజర్లు రావుల సురేష్, గోగికార్ నాగరాజు, రాజేష్, కోయల్ కార్ నందకిషోర్, రావుల నరేష్, గంగాధర్, నటరాజు, అశోక్, శ్రవణ్, నర్సీజీ, హరీష్, చిన్ని, భరత్, గోగికార్ భిక్షపతి, నర్సోజీ, సాయి చంద్, వేణు , కృష్ణ, నాంతాబాద్ కిషన్, సతీష్, ఆన్ కార్ అశోక్, తదితరులు పాల్గొన్నారు..





## నర్సంపేట మున్సిపల్ పరిదిలోని 10వ వార్డు లో సీసీ ప్రారంభించిన స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్‌లి

**నర్సంపేట/ప్రజాజ్యోతి**

మున్సిపల్ నిధుల నుండి ఎండీ అఫ్జల్ ఇంటి నుండి వెంకటేశ్వరావు ఇంటి వరకూతుమ్మల పెల్లి సురేందర్ ఇంటి నుండి మాదారపు ఈశ్వరయ్య ఇంటి వరకూ సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాదకి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ.గతంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు 10వ వార్డు అభివృద్ధి కోసమై తుఫిడీసీ నిధుల నుండి 1 కోటి 80 లక్షలు రూపాయలు మంజూరు చేయించారు అన్నారు.వరంగల్ రోడ్ లోని పోచమ్మ టెంపుల్ ఎరియ మరియు వివేక నంద కాలని ఎరియా పారెస్టు ఆఫీస్ వెనుక శివనగర్ ఏరియాలో సీసీ రోడ్ డ్రయినేజ్ అభివృద్ధి పనులు టెండర్ అయి అగ్రిమెంట్ అయినందున మున్సిపల్ అధికారులు త్వరగా పనులు ప్రారంభించే విదంగా చర్యలు తీసుకోవలని 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ కోరడం అయినది. ఇట్టి కార్యక్రమంలో వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు వార్డులోని ప్రముఖులు తండా రమేష్ మాదారపు ఈశ్వరయ్య మామిడాల బిక్షపతి పుట్ట సాంబమూర్తి పుట్ట రవికుమార్ బండి సుధాకర్ శ్రీధర్ కిరాణం కొడకండ్ల నాగేశ్వరరావు వెంకటేశ్వరరావు శేర్ల శ్రీనివాస్ పస్తం కృష్ణ మణికంఠ వేణు సాంబమూర్తి హోటల్ వీరన్న ఎల్ఐసి మోహన్ రెడ్డి మున్సిపల్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగినది.

## టీజీ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**వరంగల్ సిటీ, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి):**

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మట్టేవాడ యూనిట్ సమావేశం ఆదివారం నగరంలోని కొత్తవాడ మునిసిపల్ కమ్యూనిటీ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి మట్టేవాడ యూనిట్ అధ్యక్షులు బి వెంకట్ నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పెన్షనర్ల సాధకుడు డి.ఎస్. నకార చేసిన కృషిని గుర్తు చేసుకుని వారికి నివాళులు అర్పించారు. వారు చేసిన కృషి ఫలితంగానే ఈరోజు ఈ విధంగా మనం పెన్షన్ అందుకుంటున్నాము అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ టి సీతారామ్ చేతుల మీదుగా టి ఏ పి ఆర్ పి ఏ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం ఆరుగురు సీనియర్ సభ్యులకు సన్మానం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కె యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మీనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. సాయన్న, సభ్యులు ఏ మొండయ్య, పీ సంజయ్య, కే ప్రభాకర్, ఏ నాగేశ్వరరావు మరియు ప్రదీప్ కుమార్, సుమారు వందమంది పెన్షనర్స్ పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులు ఓదేలుకు పదవీ విరమణ సన్మానం

**హసన్ పర్తి,డిసెంబర్-29(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేసి విశేషమైన సేవలందించి పదవి విరమణ పొందిన వేల్పుల ఓదేలును హసన్ పర్తి మండల కేంద్రంలో ఉద్యోగులు ఇతరుల సహకార పరపతి సంఘ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆదివారం మండల కేంద్రంలోని సహకార సంఘ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ మేరకు పరపతి సంఘ మాజీ అధ్యక్షులు శీలం యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్ అండ్ బి లో పనిచేసి పదవి విరమణ పొందిన గోపరాజు కుమార్ స్వామిని సన్మానించనైనది ఈ సందర్భంగా సహకార పరపతి సంఘ అధ్యక్షునిగా ఎన్నికైన తంగళ్ళపల్లి కుమారస్వామి మాట్లాడుతూ ఉద్యోగులు తమ సర్వీసులో చేసిన సేవలు ప్రజలు ఎల్లప్పుడూ గుర్తించుకుంటారని అన్నారు. తమ కాలపరిమితిలో విశేషమైన సేవలందించి పదవి విరమణ పొందిన ఉద్యోగులను అభినందించారు. పదవీ



విరమణ పొందిన తమ సంఘ సభ్యులు భవిష్యత్తులో కూడా సంఘ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి గుడూరు లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు కాజీపేట వెంకట్రాం నరసయ్య, పి. సదానందం, కోశాధికారి పాపిశెట్టి వెంకటేశం, సభ్యులు వై విజయ, పి సారంగం, జి కనకస్వామి, ఖాజా నయీ మొద్దీన్, శీలం సారయ్య తో పాటు తదతరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లి మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**భీమదేవులపల్లి డిసెంబర్ 29 ప్రజా జ్యోతి....**



భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ (గాంధీనగర్ ) గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మండల కాంగ్రెస్ నాయకుల అధ్యక్షతన పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అర్హులందరూ అప్లై చేసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య,కేతిరి లక్ష్మారెడ్డి , జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు, సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గడ్డం శివ గౌడ్ ,గడ్డం కనకయ్య గౌడ్ , మాణిక్య పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ముంతసాని సదానందం, భీమదేవరపల్లి మండలం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, బుర్ర రమేష్ గౌడ్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది,.

# ఎల్లాపూర్‌లో సిపిఐ పార్టీ కార్యాలయం ప్రారంభం

**హసన్ పర్తి,డిసెంబర్ -29(ప్రజాజ్యోతి):**



వామ పక్ష, లౌకిక పార్టీలు ఐక్య పోరాటాలు జరిపి అభివృద్ధి నిరోధక బిజెపి పార్టీని తరిమి కొట్టాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు సిపిఐ పార్టీ ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆదివారం కమ్యూనిస్టు పార్టీ శత జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి నేదునూరి రాజమౌళి అధ్యక్షత వహించారు. సమావేశమునకు ముఖ్యఅతిథిగా తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు హాజరై మాట్లాడుతూ దేశంలోని వామపక్ష పార్టీలు లౌకిక పార్టీలు ఐక్య పోరాటాలు నిర్వహిస్తూ అభివృద్ధి నిరోధక భాజపా ను ప్రజల నుండి తరిమి కొట్టాలన్నారు .వీరోచిత పోరాటాలు చేసి స్వాతంత్రాన్ని సాధించడం జరిగిందని స్వతంత్ర పోరాటంలో సిపిఐ పార్టీ గణనీయ పాత్ర నిర్వహించిందన్నారు .అనంతరం అధికార మార్పిడి జరిగినప్పటికీ పేద ప్రజలకు న్యాయం జరగాలన్న,ప్రజాస్వామ్యం రక్షించబడాల న్న,లౌకిక ప్రజాతంత్ర శక్తుల బలం పెరగాలన్నారు .దేశంలో ఎన్నికలు ధన సామ్యంగా మారాయి అని ఆవేదన చెందారు .ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే పార్టీ ప్రజాస్వామ్యానికి ప్రమాదకర మన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సిపిఐ కార్యదర్శి కర్రె బిక్షపతి ,మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి ,మహిళా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదాలక్ష్మి, సిపిఐ సీనియర్ నాయకులు మోతే లింగారెడ్డి ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ బాబు, బీసీ హక్కులనేత వీరబోయిన తిరుపతి,మాజీ సర్పంచులు పాడి రామకృష్ణారెడ్డి, దేవనబోయిన కుమార స్వామి, మాజీ ఎంపిటిసి కలవచెర్ల సుదర్శన్, సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రాయపర్తి, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి.**

రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 1997 98 సంవత్సరానికి చెందిన ఎస్,ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి విద్యార్థులు బాల్య స్మృతులను గుర్తు చేసుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆడారు ,పాడారు, ఒక్కొక్కరి కుటుంబం సమస్యలను చర్చించారు. వారి కుటుంబాలు పిల్ల ,పాపలు, విద్యాభ్యాసాలు ఉద్యోగాలు గురించి మాట్లాడుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను సన్మానించారు. మెమెంటోలు అందజేశారు.సన్మానాన్ని గ్రహించిన ఉపాధ్యాయుల్లో ఆనాటి ఉపాధ్యాయులు బిల్లా విజయలక్ష్మి, రఘునందన్ రెడ్డి, కొయ్యడ వాసంతి, ఎన్నం రామ నరసయ్య, డానియల్, చంద్రశేఖర రావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిన్నబోయిన రవి, షేక్ రఫీక్, నాగుబండి స్వాతి ఉమామహేశ్వరరావు, మాచర్ల ప్రభాకర్, అనపురం రాధిక, మహమ్మద్ అఫ్రోజ్ ఖాన్, స్వాతి, చందన, ఫిరోజ్ ఖాన్, శంకరాచారి, జెరిపోతుల యాకయ్య, మమత, మహబూబీ, అంకయ్య, గారె కర్ణాకర్, ఉల్లెంగుల ప్రభాకర్, యాకుబ్ పాషా, మహేందర్, శ్రీనివాస్, విష్ణు, సురేష్, రవి, కవిత తదితరులు పాల్గొన్నారు.



# బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులుగా శ్రీరామోజు సతీష్ చారి

**ఎల్కతుర్తి, డిసెంబర్29(ప్రజా జ్యోతి):**

ఎల్కతుర్తి మండలం హన్మకొండలో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుడికాల భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.మధుసూదానరాజ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ జినుకాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో హన్మకొండ డివిజన్ అధ్యక్షులు నార్లగిరి మహేందర్ బీసి ఆజాది ఫెడరేషన్ ఎల్కతుర్తి మండల అధ్యక్షులుగా జీలుగుల గ్రామానికి చెందిన శ్రీ రామోజు సతీష్ చారి ని, ఉపాధ్యక్షులు గా దండేపల్లి గ్రామానికి చెందిన దేవులపల్లి కృష్ణం రాజు, ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన జనగాని ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి గా ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన కందుకూరి మహేష్ చారి, కార్యనిర్వాహక కార్యదర్శి గా గొడిశాల అర్జున్ గౌడ్, కోశాధికారి గా జగన్నాథపూర్ గ్రామానికి చెందిన బండి కుమారస్వామి, ప్రచార కార్యదర్శి గా గోపాలపూర్ గ్రామానికి చెందిన కాసారాజు రంజిత్ ను నియమించారు. మండల అధ్యక్షులు శ్రీరామోజు సతీష్ చారి మాట్లాడుతూ నన్ను నియమించిన బీసీ ఆజాద్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కాని సంజయ్ కుమార్. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



కుడికాల భాస్కర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి మధుసూదన రాజు వరంగల్ జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణరావు హనుమకొండ డివిజన్ అధ్యక్షులు నార్లగిరి మహేందర్ మండల కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. బీసీల హక్కుల కొరకు నిరంతరంగా ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎన్నికలకు సన్నద్ధం కావాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని తెలిపారు బీసీ హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

# రోడ్డు ప్రమాదం లో గాయపడ్డ వ్యక్తి

**భీమదేవరపల్లి డిసెంబర్ 29 ప్రజాజ్యోతి**

రాంనగర్ , గట్ల నర్సింగపూర్ మధ్యలో కందుల మధు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయినట్లు 108 వైద్య సిబ్బంది తెలిపారు. ఆదివారం రాత్రి ప్రమాదం అవడంతో అక్కడికి చేరుకున్న ఎలుకతుర్తి 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విద్యాసాగర్, పైలెట్ రాజు సహాయంతో గాయపడిన వ్యక్తి తలకు ,రెండు కాళ్లు ఒక చేతి విరగడంతో ప్రథమ చికిత్స అందిస్తూ ఎంజీఎం వరంగల్ కు తరలించారు. గాయపడిన వ్యక్తి వెంకటాద్రి పేట చిల్పూర్ మండలం జనగాం జిల్లాకు చెందిన వ్యక్తి అని ఎస్సై సాయిబాబు తెలిపారు .కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

**ఘణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29**

యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదిగి, పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు ఆదివారం రాత్రి హైదరాబాద్ అల్వాల్ ఏరియా లో భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బంగ్లాపల్లి గ్రామవాసి మార్నేని చాణక్య రావు నూతనంగా ఏర్పాటు చేసుకున్న వారాహి ఎంటర్ ప్రైజెస్ ఆటోమైండ్జ్ కార్ కేర్ %ఁ% మోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీఎస్సార్ హాజరై షాపు ను ప్రారంభించారు. అనంతరం వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువత ప్రస్తుత ఆధునిక కాలంలో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, మరింత మందికి ఉద్యోగాలు



ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ చాణక్య రావు కు శాలువా కప్పి అభినందించారు. ఎంచుకున్న రంగంలో దినదినాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు.

# ఘణపురం పట్టాభి రామాలయం చేరిన భద్రాద్రి కోటి గోటి తలంబ్రాలు

**ఘణపురం ప్రజాజ్యోతి డిసెంబర్ 29**

భద్రాచల సీతారాముల కళ్యాణం లో వినియోగించే కోటి గోటి తలంబ్రాలు తయారీ కార్యక్రమంలో భాగంగా నేడు కాకతీయులు స్థాపించిన గణపురం మండలం గణపురం గ్రామం లో గల అతి పురాతన పట్టాభి రామాలయం లో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు శ్రీరామదాసు భక్తమండలి చెల్పూర్ మరియు కోటి గోటి తలంబ్రాల సమూహం తరపున కోటిగోటి తలంబ్రాల వరి ధాన్యం ప్యాకెట్లు ఆలయ కమిటీ వారికి మరియు భక్తులకు, వేదమూర్తులైన బ్రాహ్మణులచే పూజలు జరిపించి, గోటితో ఒలిచి తలంబ్రాల తయారు చేసేందుకు అందించడం జరిగింది. ఈ మహా యజ్ఞంలో భాగమవుతున్నందుకు గణపురం పట్టాభి రామాలయం కమిటీ వారికి రామ భక్తులైన ఔత్సాహిక గణపురం ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు అలాగే హిందూ ధర్మ పరిరక్షణ చేస్తూ ఈ కార్యక్రమాన్ని అకుంఠిత దీక్షతో మహా యజ్ఞంల నిర్వహిస్తున్న శ్రీ రామదాసు భక్త మండలి వారికి



హృదయపూర్వక ధన్యవాదాలు. కార్యక్రమంలో తాళ్లపల్లి గోవర్ధన్ గారు రామదాసు భక్త మండలి శ్రీరామదాసు తిరుపతి గారు, అంకిరెడ్డి రవి గారు, శ్రీపతి శీను గారు మరియు ఆలయ అర్చకులు నరేష్ గారు మరియు రామభక్తులు రాజగోపాల్ అర్జున్ మొగిలి స్వామి శంకర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# సిద్ధాంతాన్ని అలవర్చుకోవాలి

**చిట్యాల( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 29,**

భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాన్ని ప్రతి కార్యకర్త అలవర్చుకోవాలని మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కార్యకర్తల సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మూడవసారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి దేశాన్ని అభివృద్ధి వైపు నరేంద్ర మోడీ సారథ్యంలో సాగుతుందని అన్నారు. ప్రతి కార్యకర్త సిద్ధాంతపరంగా బిజెపి పార్టీని పెంపొందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు అనంతరం చిట్యాల, వెంచరామి గ్రామాలలో బూత్ కమిటీలను వేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు కంచు



కుమారస్వామి నాయకులు గుండ సురేష్ శ్రీహరి రావుల రాకేష్ పెరిమల రాజు ప్రభాకర్ శ్రీకాంత్ కుమార్ శ్రావణ్ సందీప్ రాజేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ప్రాచీన దేవాలయాలలో పాలకుర్తి అద్భుతం

**తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి రాజేశ్వరరావు**

**పాలకుర్తి డిసెంబర్ 29( ప్రజా జ్యోతి )**

తెలంగాణ రాష్ట్రంలో ప్రాచీన దేవాలయాలు అద్భుతంగా ఉన్నాయని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామిని , వల్మిడి సీతారాముల ఆలయాన్ని, బొమ్మెర పోతన ను దర్శించుకున్న అనంతరం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి రాజేశ్వరరావు మాట్లాడుతూ పోతన సమాధిని దర్శించిడం సంతోషంగా ఉందని, వారు రచించిన భగవతన్ని ప్రతి ఒక్కరూ సమాజానికి తెలియజేయాలని అన్నారు. ఉత్తర భారత దేశంలో కేదార్ నాథ్ ఆలయాన్ని మరిచేలా ఈ దేవాలయాలు ఉన్నాయని అన్నారు. పురాతన చరిత్రలు రచించిన కవులు బొమ్మల పోతన, పాలకుర్తి సోమన, వల్మిడీ వాల్మీకి తో విప్లవాల గడ్డకు రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా న్యాయమూర్తి రవీందర్ శర్మ, అడిషనల్ జడ్జి



సందీప్, తాసిల్దార్ శ్రీనివాస్, సిఐ మహేందర్ రెడ్డి, ఆలయ ఈవో మోహన్, సూపర్డెంట్ వెంకటయ్య, పాలకుర్తి దేవరుప్పుల కొడకళ్లా పోలీస్, దేవాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




# క్రీడలతో ఉత్సాహం

**చిట్యాల( ప్రజా జ్యోతి ) డిసెంబర్ 29,**

క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఉత్సాహం స్నేహభావం పెంపొందుతుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చిట్యాల టౌన్ టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ కు బహుమతులు ప్రధానం చేయడానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు గండ సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకొని నైపుణ్యంతో క్రీడల్లో రాణించాలన్నారు. గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని ఈ సందర్భంగా తెలిపారు. గెలుపొందిన విన్నర్ టీం కు 10 వేలు, రన్నర్ టీంకు 5 వేల రూపాయలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# వాడబలిజ కులస్తులందరూ కలిసికట్టుగా ఉండాలి

**– సంఘం నూతన క్యాలెండర్ కొరకు పర్యటన**

**– సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్**

**వాజేడు, డిసెంబర్ 29, ప్రజాజ్యోతి:** ములుగు జిల్లా వాజేడు మండలంలోని ధర్మవరం, పేరూరు, రాంపురం, చిన్నగొల్లగూడెం గ్రామాలలో వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డర్ర దామోదర్ సంఘం నూతన క్యాలెండర్ ముద్రణకై నిధుల కొరకు ఆదివారం పర్యటించి కులస్తులతో చర్చించారు. ఈ పర్యటన సందర్భంగా డర్ర దామోదర్ మాట్లాడుతూ వాడబలిజ కులస్తులు ఇప్పటికే వెనుకబడి ఉన్నారని, మనమందరం కలిసి కట్టుక ఉంటే దేనినైనా సాధించవచ్చని, వాడబలిజ సేవా సంఘం నూతన క్యాలెండర్ ను కులస్తులందరి సహకారంతో ముద్రించుకుందామని అన్నారు. అలాగే వాడబలిజ సేవా సంఘం వాజేడు మండల యూత్ అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన గౌరారపు సర్వేశ్వరరావు, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డర్ర దామోదర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గగ్గూరి రమణయ్య, తెలంగాణ వాడబలిజ యువ నాయకుడు బొల్లె ఆదినారాయణ లను పేరూరు గ్రామంలో రాంపురం, చిన్నగొల్లగూడెం గ్రామాలలోని యువకులందరూ కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.





# కవి రచయిత సుధాకర్ కు అరుదైన గుర్తింపు

**– జాబిలమ్మ కవిత సంపుటికి అభినందనల వెల్లువ**

**డోర్నకల్ డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)...**

ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభకు సి.బి.ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.తెలుగు రచయితలు హాజరై తెలుగు బాష మనుగడకు,పరిరక్షణలో రచయితల పాత్ర అనే అంశంపై ప్రధానంగా చర్చించారు.భాషా ప్రాముఖ్యతను సామాన్య ప్రజలకు తెలియజేసే విధంగా రచనలు చేస్తూ చైతన్యం తీసుకురావాలని అభిలాషించారు.అలాగే డోర్నకల్ మండలం మన్నెగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రచయిత విత్తనాల సుధాకర్ కలం నుంచి జాలువారిన “జాబిలమ్మ” కవితా సంపుటిని 3వ సభా వేదికపై కవులు, రచయిత సాధనాల వెంకటస్వామి నాయుడు, రామయ్య,లెనిన్ శ్రీనివాస్ ఆవిష్కరించారు.అనంతరం సుధాకర్ కవితా పఠనాన్ని అతిథులు,ఆహుతులు అభినందించారు.రచనలోని చక్కని భావాలు,అర్థాలను ఎంతగానో మెచ్చుకున్నారు.తెలుగు బాష మనుగడకు,పరిరక్షణ వికాసానికి అవిశ్రాంతంగా శ్రమిస్తున్న సేవలను గుర్తించి జ్ఞాపిక,ప్రశంసా పత్రంతో సత్కరించారు.కవి,రచయిత విత్తనాల సుధాకర్ మాట్లాడుతూ.. మాతృభాష, సాంస్కృతి, సాంప్రదాయాలు పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.

# జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

**– ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సాగిన వైద్య శిబిరం**

**– వైద్యశిబిరానికి 320 మంది హాజరు**

**– 40 మందికి కంటి శస్త్ర చికిత్సలు**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**





పేదల జీవితాల్లో మార్పులు తీసుకురావడం కోసం అది ఆరోగ్యపరమైన లేదా సమాజ శ్రేయస్సు కోసమైనా నిరంతరం ప్రజల సమస్యలపై జంపన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.దీనిలో భాగంగా ఆదివారం జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని శంకర కంటి ఆసుపత్రి సహకారంతో నూతనంగా ఏర్పడిన మల్లంపల్లి మండలంలో మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.దీనికి చుట్టూ ప్రక్కల గ్రామాల నుండి 320 మంది ప్రజలు హాజరయ్యారు.ఈ శిబిరం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సాగింది. డాక్టర్ ప్రణయ్ నేతృత్వంలో డాక్టర్ల బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు.

**వైద్య శిబిరానికి 320 మంది హాజరు**

జంపన్న చారిటబుల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య కంటి శిబిరానికి మల్లంపల్లి పరిసర గ్రామాల నుంచి 320మంది వృద్ధులు, మహిళలు,పురుషులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ క్రమంలో డాక్టర్ల బృందం ఉదయం నుండి వచ్చిన ప్రతి ఒక్కరికి బిపి,షుగర్, కంటి పరీక్షలు చేశారు. అలాగే 320 మందికి కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం 40 మందికి వారికి ఉన్న జఠిల సమస్యలను గుర్తించి ఆపరేషన్ నిమిత్తం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా హైదరాబాద్ కు తరలించి కంటి శస్త్ర చికిత్స అందించనున్నారు.వారితోపాటు మిగిలినవారికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉన్న సమస్యను గుర్తించి తగిన మందులను అందించారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ..కంటికి సంబంధించిన ఆరోగ్య సమస్యలు ఉన్న వారు ఈ కంటి వైద్య శిబిరానికి హాజరుకావడం సంతోషంగా ఉందన్నారు.డాక్టర్ల బృందం ప్రతి ఒక్కరిని పరిశీలించి వారికి ఉన్న సమస్యలను గుర్తించి తగిన విధంగా మందులను అందించారని తెలిపారు.చాలా మంది క్యాంపుకు రాలేకపోయారని త్వరలో మరొక మెగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని భూక్య జంపన్న తెలిపారు.

## పురుగులమందు తాగిన బాలిక మృతి

**వెంకటాపురం,డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం గత కొద్ది రోజుల క్రితం మతిస్థిమితం లేక పురుగులమందు తాగిన బాలిక మృతి చెందినట్లు ఎస్సై కొప్పుల.తిరుపతిరావు ఆదివారం మీడియాకు తెలిపారు.బెస్తగూడెం గ్రామానికి చెందిన కంపెల్లి.సంజన వయసు13 సంవత్సరాలు 7వ తరగతి చదువుతున్న విద్యార్థి డిసెంబర్7న ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని పురుగుల మందుతాగి వాంతులు చేసుకుంటుండగా,అది గమనించిన కుటుంబ సభ్యులు ఆమెని వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.ప్రథమ చికిత్స అందించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో ములుగు హాస్పిటల్ కు అక్కడినుండి హనుమకొండ ఎంజిఎంకు తరలించారు.చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు.బాలిక తల్లి శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.పిల్లలు అతి చిన్న వయసులో ఉన్నప్పుడే శైలజ భర్త సుధాకర్ చనిపోవడంతో అన్ని తానై అల్లారు ముద్దుగా పెంచుకుంది శైలజ.కూతురు ఈ విధంగా మృతి చెందడంతో ఆ తల్లి కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది.









# టిడబ్ల్యూజె 143 వరంగల్ జిల్లా కమిటీ ఎన్నిక

**వరంగల్ సిటీ, డిసెంబర్ 29(ప్రజాజ్యోతి):**

తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (143) వరంగల్ హనుమకొండ జిల్లాల సర్వసభ్య సమావేశం ఆదివారం వరంగల్ ప్రెస్ క్లబ్ ఆవరణలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. జిల్లా అధ్యక్షులుగా కోరుకొప్పుల నరేందర్, ప్రధాన కార్యదర్శి వాంకిడి శ్రీనివాస్, కోశాధికారి రాపెల్లి ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడిగా మిట్ట నవనీత్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నీలం శివ, కోశాధికారి బైరి శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు.

# అబాకస్ పోటీల్లో బ్రిలియంట్ హై స్కూల్ పాఠశాల ప్రతిభ

**డోర్నకల్ డిసెంబర్ 29(ప్రజాజ్యోతి)...**

ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్లగొండ జిల్లా కాంపిటీషన్లో నిర్వహించిన అబాకస్ వేదిక్ గణిత జోనల్ లెవల్ పోటీల్లో ఆదివారం డోర్నకల్ పట్టణంలో బ్రిలియంట్ హై స్కూల్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చారని బ్రిలియంట్ కరస్పాండెంట్ వక్కంతుల అప్పారావు, ప్రిన్సిపాల్ అప్సర బేగం తెలిపారు. బ్రిలియంట్ హై స్కూల్ పాఠశాల నుండి సుమారు 5 మంది విద్యార్థులు అబాకస్ వేదిక్ గణిత పోటీలకు హాజరవ్వగా జూనియర్ లెవెల్, అనుములు, సీనియర్ లెవెల్ లో రాము, ఇరువురు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతితో పాటు ప్రశంస పత్రం. విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు సాధించారని కరస్పాండెంట్ అప్పారావు తెలిపారు.అబాకస్ వేదిక్ గణిత జోనల్ లెవల్ పోటిల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను బోధన సిబ్బంది అభినందించినట్టు బ్రిలియంట్ కరస్పాండెంట్ అప్పారావు, ప్రిన్సిపాల్ అప్సర బేగం వెల్లడించారు.

